**కథ**

# జైలులో హత్య

◆ యర్నాగుల సుధాకరరావు ◆

## దాదా జాకబ్ కోసం వారందినాలుగా బొంబాయ్ నగరం అంతా వెదుకుతున్నాయి మాఫియా గ్యాంగ్స్.

ఎనిమిది మాఫియా ముఠాలు ఇప్పుడు జాకబ్ కోసం కళ్లల్లో వత్తులు పెట్టుకుని మరీ వెదుకుతున్నారు. కారణం జాకబ్ కేవలం పదిమంది గూండాల సాయంతో బొంబాయ్ లో పెద్ద రౌడీ చెలాయింపుతో విర్రవీగుతున్నాడు. డబ్బుకోసం ఏమైనా చేస్తాడు. వందలాది మందితో అత్యాధునిక ఆయుధాలతో నడుపబడే మాఫియా గ్యాంగుల తో తలపడడం ప్రతిచిన్న విషయానికి రక్తపాతమే జవాబుదారిగా జాకబ్ ప్రవర్తించడం వలన మాఫియా గ్యాంగ్‌లకు పెద్ద తలనొప్పిగా పరిణమించింది.

19 సెప్టెంబర్ 1979 అర్ధరాత్రి అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి మాఫియా గ్యాంగ్‌లు ఒక నిర్ణయానికి వచ్చాయి. రక్తపిశాచి దాదాజాకబ్‌ను సఫా చేద్దామని. ఇందుకు ఎంత ఖర్చు అయినా అవసరమయితే జాకబ్ క్రింద పనిచేసే పదిమంది గూండాలను భారీగా కొనుగోలు చేసైనా సాధించాలి. సమావేశం తెల్లవార్లు ఎడతెరిపి లేకుండా కొనసాగింది.

సెప్టెంబర్ 23వ తేది నరికి జాకబ్ మనుషులఆరుగురు డబ్బుకు తలలు అమ్ముకొని స్మగ్లర్ జోగిందర్ ముఠాలోకి వెళ్ళిపోయారు. మిగిలిన నలుగురు మనుష్యులతో తన కార్యక్రమాన్ని కొనసాగించలేని పరిస్థితిలో జాకబ్ పడ్డాడు. ఇక ఉన్న వారిని ఎంత త్వరగా వదుల్చుకుంటే అంత మంచిది అని సామ్మన్నాడు.

ఒంటరిగా జాకబ్ మిగిలాడు. ఈ విషయం మాఫియా గ్యాంగ్సులు బొంబాయ్ లో లావాదేవీలున్న పలువురు రాజకీయనాయకులకు, సంస్థలకు, వ్యక్తులకు తెలియచేసారు. అలాగే, పోలీసులకు జాకబ్ ఒంటరితనం గూర్చి వివరించారు. అరెస్టు చేయండి మీ ఫైల్సులో అతని మీద హత్యలు, దోపిడీలు ముమ్మరంగా ఉన్నాయి. ఇక ఉపేక్షించకుండా మీ పని మీరు చేయండి— అని ఉసిగొల్పారు.

జాకబ్ ఒంటరిగా మిగిలాడు అని మాఫియా గ్యాంగులు అంతటితో ఊరుకోకుండా అతన్ని చంపేయాలి అని వేటాడేందుకు భారీగారౌడీలను, నచ్చినెత్తురు త్రాగేగూండాలను రంగంలోకి వదిలారు. ప్రత్యేకంగా కార్లు, జీపులు, వాన్‌లు వాడారు. మరోవైపు పోలీసు కూడా అప్రమత్తులై వెదుకులాట ప్రారంభించారు.

●●●

## సెల్‌లో జాకబ్ ముడుచుకొని పడుకొనివున్నాడు

●●●

ముప్ఫయేళ్ళ జాకబ్ సన్నగా ఉన్నా బలమైన వ్యక్తి. పొడుగ్గా మరుగ్గా ఉంటాడు. శరీరాన్ని పెంచేందుకు వ్యాయామం, తగినంత ఆహారం తీసుకుని మద్యం, మగువకు చాలా దూరంగా ఉండే సుగుణాలున్నా రక్తస్నానం చేసేటంత దుర్మార్గం ఉంది. పగపడితే, చిత్రవధ చేసి చంపడం పెద్ద హాబీ అనే చెప్పాలి.

తన కోసం రేపు కుక్కల్లా పోలీసులు పగపట్టిన నల్లత్రాచుల్లా మాఫియా ముఠాలు వెదుకులాడ్తుండటం జాకబ్ తట్టుకోలేనంత ఆగ్రహంగా ఉంది. మంచిగా బ్రతకనీయదు సమాజం. చెడ్డగా చెలరేగనివ్వదు చీకటి రాజ్యం. ప్రాణాలతో వారికి దొరికిపోయి చచ్చేకంటే తనపై ఇంతటి పగబూనిన మాఫియా ముఠా నాయకులు జోగిందర్, ఖాసిమ్ షా, చోటాబాయి, విక్రమ్‌లను చంపిగాని తను చావకూడదు. బ్రతకాలని ఆశతో బొంబాయ్ వదలి పారిపోకూడదు. తనను వేటాడటానికి ప్రత్యేక సమావేశం, దండిగా డబ్బు ఖర్చు చేస్తున్న ఆ నలుగురు నాయకులు అంతు చూడాలని నిశ్చయానికి వచ్చి చక్కని పథకాలు వేసాడు.

జాకబ్ ఒంటరిగా ఉన్నా ధైర్యంగా ఉన్నాడు. తను గతంలో ఉండే స్థావరాల్లో గాని, తిరుగాడే హోటల్స్ వైపు కనీసం తొంగిచూడకుండా క్రొత్త క్రొత్త ప్రదేశాల్లో నక్కి దాక్కుని అదను చూడసాగాడు.

సెప్టెంబర్ 26వ తేదీన స్మగ్లర్ విక్రమ్ క్లబ్‌లో పేకాడి అర్ధరాత్రి పన్నెండు దాటాక మత్తుగా

● ● ●

**అతని మీద హత్యాలు, దోపిడీలు ముమ్మరంగా ఉన్నాయి.**

● ● ●

త్రాగి కారులో డ్రైవ్ వేసుకుంటూ ఇంటి ముఖం పట్టాడు. అతని కారులో ఇద్దరు గూండాలు వెనుక సీటులో కూర్చున్నారు. విక్రమ్ స్వంతంగా కారు నడుపుతాడు. ఎట్టి పరిస్థితిలో వేరే ఎవ్వరినే డ్రైవ్ వేయనీయడు. అది అతని అలవాటు.

కారు ఇంటికి చేరువలోకి వస్తుండగా రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న జీపులోంచి రెండుసార్లు రివాల్వర్ ప్రేలింది. అంతే! కారు అదుపు తప్పి ఎదురుగా ఉన్న ఇంటి ప్రహరీ గోడకు బలంగా గుద్దుకుంది. విక్రమ్ తలలో బుల్లెట్లు దూరాయి. అతడి ప్రాణం పోతున్న సమయంలో కారు అదుపు తప్పి బలంగా గోడకు గుద్దుకుంది. కారు బాగా దెబ్బతింది. వెనుకసీట్లో ఉన్న గూండాలు రక్తసిక్తులై స్పృహ తప్పిపోయారు.

విక్రమ్‌ను చంపింది జాకబ్ అని హాస్పిటల్‌లో స్పృహవచ్చిన గూండాలు ఇద్దరూ చెప్పారు. దాంతో మాఫియా/గ్యాంగులకు అగ్నిలో ఆజ్యం పోసినట్లు అయ్యింది.

పోలీసులు విక్రమ్ మర్డర్‌తో జాకబ్ కోసం వెదుకులాట ఉధృతం చేసారు. జాకబ్ విక్రమ్‌ను చంపేటప్పుడు వాడబడ్డ జీపును 'ఇర్లా'రోడ్డులో కనుగొన్నారు. ఆ జీపును గతరాత్రి దొంగిలింపబడింది అని బొంబాయి దుబాష్‌మార్గ్ ఠాణాలో ఫిర్యాదు వేయబడింది. జాకబ్ ఎక్కడుంది పోలీసు మూడు దినాలుగా కనుగొనలేకపోయారు.

★ ★ ★

సెప్టెంబర్ 29వ తేది అర్ధరాత్రి దాటింది. దాదా ఖాసిమ్‌షా, గూండా చోటాభాయ్ ఒక రాజకీయ నాయకుడ్ని కలుసుకుని ఏదో ఘనకార్యం చక్కబెట్టడానికి అడ్వాన్సుగా పాతికవేల రూపాయల బ్యాగ్‌తో మోటార్‌సైకిల్ మీద బయల్దేరారు. ఇద్దరూ నడివయస్సు వారు. చంపడమన్నా చెరచడమన్నా అవలీలగా వేయడం, క్షణాల్లో సాధించగల సత్తా, దమ్ము, తెలివితేటలున్నాయి. బైక్ నడుపుతున్నవాడు ఛోటాభాయ్ వెనుక బ్యాగ్ పట్టుకుని కూర్చున్నాడు ఖాసిమ్ షా.

మోటార్ బైక్ స్పీడుగా పోతోంది.మంచు బాగా కురవడం వలన ఇద్దరూ తలలకు మఫ్లర్‌తో కవర్ వేసుకుని ఉన్ని కోట్లు ధరించి ఉన్నారు. "ఖాసిమ్ ముందుపడితే గాని ముందుకు పోలేం" చోటాబాయ్ పెదాలు వణుకుతుంటే



కథ

# అవార్డుఖాయం

భక్తి గీతాల గాయకుడు 'అనూప్ జలోటా' నిర్మాతగా మారిన విషయం తెలుసుగా! అతని చిత్రం 'సనమ్ ఓ సనమ్' ద్వారా సంగీత దర్శకులు 'నదీమ్ – శ్రావణ్' లకు జాతీయ అవార్డు పొందటం ఖాయం అని గర్వంగా చెబుతున్నాడు. ఈ విషయాన్ని గురించి ఈ మధ్య జరిగిన ఫిల్మ్ ఫేర్ అవార్డుల ఫంక్షనులో ప్రతీ వారి దగ్గర తెగ మాట్లాడాడట. ఆశించటంలో తప్పులేదుకదా!



చెప్పాడు.

"ఈ పాటికే తాగాల్సింది ఆ పొలిటికల్ పుండాకోర్ తో మంతనాలు వల్ల ఆలస్యం అయింది" అంటూ గొణిగాడు ఖాసిమ్ షా.

వారి కళ్ళు మందుషాపులు, బార్లు కోసం వెదుకులాట ప్రారంభించాయి. ఆ రోడ్డులో ఎక్కడా వాటి జాడలేదు. ప్రక్క సందులోకి పోనివ్వారు. మందుకోసం వెదుకుతుంటే వెనుక నుంచి లోడ్ లారీ ఒకటి మోటార్ బైక్ను బలంగా ఢీకొట్టింది. పెద్దగా అరుచుకుంటూ ఇద్దరు ఎగిరి రోడ్డుమీద పడ్డారు. వారి మీద నుంచి లారీ చక్రాలు వెళ్ళిపోయాయి. ఆ వెంటనే లారీ ఆగింది. మళ్ళీ వెనక్కు లారీ వచ్చి మరోవిడత ఆ ఇద్దర్ని చక్రాల క్రింది నజ్జు చేసి వాయువేగంతో దూసుకుపోయింది. ఈ దృశ్యం చాలామంది రాత్రి దుఖాణాలు తెరిచేవాళ్ళు చూసారు.

★ ★ ★

లోడ్ లారీ దొంగిలింపబడి దొరికింది. పోలీసులకు, పైగా ఇద్దరు పేరుమోసిన గూండాలు ఖాసిమ్ షా, ఛోటాభాయ్ లు రోడ్డు ఏక్సిడెంట్ లో చచ్చారు. దొరికిన లారీ టైర్లుకు రక్తం అంటి ఉంది. ఇక చచ్చిన ఇద్దరూ ఏక్సిడెంటల్ గా చావలేదు. కావాలని చంపినట్లుంది. బహుశా ఇది జాకబ్ పని అయి ఉండాలి అని పోలీసులు అనుమానించారు. లారీ స్టీరింగ్ మీద లభించిన వేలిముద్రలు బట్టి జాకబ్ పనే అని తేలిపోయింది.

జాకబ్ పగ పడ్తే రక్తస్నానం చేస్తాడు అని మరోమారు మాఫియా గ్యాంగులకు అర్థం అయ్యింది. ఎప్పుడైతే జాకబ్, గ్యాంగు లేకుండా పోయాడో పిచ్చి పట్టిన వాడిలా శత్రువుల్ని ఏరేస్తున్నాడు అని మాఫియా ముఠాలు ఊహించాయి. ఎవరికి వారే జాగ్రత్త పడ్డారు.

పట్టపగలు జోగిందర్ బ్యాంకుకు వెళ్ళాడు. అతడో స్మగ్లర్ కనుక పెద్ద మొత్తాలులో డబ్బు వేయడం తీయడం వంటివి ఉంటాయి. అందుకే అతను ఒంటరిగా బ్యాంకుకు పోడు. తనచుట్టూ వలయంలా తన మనుష్యుల్ని ఉంచుకొని ఠీవిగా బ్యాంకుకు వెళ్తాడు. ఆ రోజు అలాగే వెళ్ళాడు.

జోగిందర్ బ్యాంకు మేనేజర్ తో అరగంటకు పైగా మాట్లాడి ఖాళీ చేతుల్తో వెనక్కువచ్చాడు. రోడ్డుకు ప్రక్కగా ఉన్న తన కారుల్లో ఎక్కబోతుండగా ఒక జీపు సడన్ బ్రేకుతో ఆగింది. అందులోంచి స్టెన్‌గన్ నిప్పులు చెరిగింది. ఆ మరుక్షణం జోగిందర్ పెద్దగా అరుచుకుంటూ నేలమీద జారిపడ్డాడు. మరో ఇద్దరు అంగరక్షకులు తీవ్రంగా గాయపడి నేలకొరిగారు. మిగిలిన రక్షకులు బ్రతుకుజీవుడా అనుకుంటూ పారిపోయారు.

ఆగిన జీపు స్టార్టు వేద్దామని ఎంత ప్రయత్నించినా జీపు స్టార్టు కాలేదు. జాకబ్ ఆందోళనగా మరోమారు ప్రయత్నించాడు. ఈలోగా పోలీసులు చుట్టుముట్టారు. ఒక ఇన్స్పెక్టర్ చొరవగా జాకబ్ చేతిలో స్టెన్‌గన్ లాక్కొని అరెస్టు చేసాడు. వందలాది జనం చూస్తుండగా జోగిందర్ హత్య జరిగింది.

★ ★ ★

లాకప్‌లో ఉన్న జాకబ్‌ను అప్పగించాల్సిందిగా పలువురు మాఫియా ముఠాలు అడిగారు. ఎంతైనా చెల్లిస్తామన్నారు. నడిరోడ్డుమీద హంతకుడిగా పట్టుకున్న జాకబ్‌ను సెల్ లోంచి తప్పిస్తే మా ఉద్యోగాలు పోతాయి అని పోలీసు అధికార్లు బదులిచ్చారు.

ఆ సెల్‌లో పనిచేసే సబ్ ఇన్స్పెక్టర్ గుజ్రాల్ డబ్బుకు పచ్చగడ్డి తినేస్తాడు తెలివైన లంచగొండి. అతడికి కూడా దాదాలు గూండా నాయకులు అడిగారు జాకబ్‌ను అప్పగించమని, ప్రాణాలతో కుదరదు శవంగా అయితే ఓ.కె. అన్నాడు. ఈ ఒప్పందం దాదా రెహమాన్ తో కుదిరింది. అందుకు మూడున్నర లక్షలు రూపాయలు ముట్టాయి.

అక్టోబర్ 2వ తేది. సబ్ ఇన్స్పెక్టర్ గుజ్రాల్ ఠాణాలో కూర్చున్నాడు. బాగా చెమటలు పట్టి ఉన్నాడు. సెంట్రీలుగా ముగ్గురు కానిస్టేబుల్స్ ఉన్నారు. మరో ఇద్దరు టీ త్రాగడానికి బయటకి వెళ్ళారు. సెల్ లో జాకబ్ ముడుచుకుని పడుకొని ఉన్నాడు. రిస్టు వాచి చూసాడు, రెండు గంటలయ్యింది. ఇదే మంచి సమయం.

సెంట్రీలను పిలిచి ముగ్గురికి మూడువేలు రూపాయలు ఇచ్చి బయటికి పోయి నిలబడమన్నాడు. తను తెచ్చిన బ్యాగ్‌లోంచి రివాల్వర్ తీసాడు. అది దాదా రెహమాన్ నుంచి తీసుకున్నాడు. సెల్ వద్దకు వెళ్ళాడు.

ఎక్కడో గుడ్లగూబ భయంకరంగా అరిచిన శబ్దానికి నిద్రలో ఉన్న జాకబ్ కళ్ళు విప్పాడు. అదే సమయంలో రివాల్వర్ ప్రేలింది.

వరుసగా నాలుగు బుల్లెట్లు జాకబ్ తలలో వీపులో చొచ్చుకుపోయాయి. రక్తపు మడుగులో జాకబ్ విలవిలలాడి ప్రాణాలు వదిలాడు. బయట ఉన్న సెంట్రీలు అదిరిపడి లోపలకి వచ్చారు. జరిగిన హత్య చూసి ఠారుమన్నారు.

మరుసటి దినం పోలీసు ఉన్నతాధికార్ల దర్యాప్తులో జాకబ్‌ను ఎవరో గుర్తు తెలియని ఆరుగురు ముసుగులు ధరించి వచ్చి ఠాణాలో ఉన్న వారిని బెదిరించి మరీ రివాల్వర్ తో కాల్చి చంపారని సబ్ ఇన్స్పెక్టర్ గుజ్రాల్ తెలిపాడు. రాత్రి ఠాణాలో డ్యూటీలో ఉన్న వారిని సస్పెండ్ చేసారు.

కొద్ది నెలలకే గుజ్రాల్ కొంత ఖర్చు పెట్టి మరళ ఉద్యోగంలో చేరాడు. మిగిలిన ఐదుగురు కానిస్టేబుల్స్‌కు ఆ అవకాశం రాలేదు. దాంతో వారు వాస్తవాన్ని పత్రికలకు తెలిపారు. వారి గోలను పత్రికలు రాసాయి గుజ్రాల్ వేజాకబ్ చంపబడ్డాడు అని ప్రజలు తెలుసుకోగలిగారు. అంతకుమించి ఏమీ కాలేదు. ●

● ● ●

జాకబ్ ఎక్కడుందీ పోలీసులు
కనుగొనలేకపోయారు.

● ● ●